



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 05-02-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 125 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## బాధితుల పరిహారంపై దృష్టి పెట్టాలి

### సీఎం అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ భేటీ



తాడేపల్లి: పెండింగ్ కేసులపై సత్వరం విచారణ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. సీఎం అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ భేటీ గురువారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు మేకతోటి సుచరిత, పినిపే విశ్వరూప్, ఆదిమూలపు సురేష్ , సీఎస్ ఆదిత్య నాథ్ దాస్, డీజీపీ గౌతమ్ సవాంగ్ పాల్గొన్నారు.

సమావేశంలో చర్చించిన అంశాలు గురించి మీడియా సమావేశంలో మంత్రులు వివరించారు. బాధితులకు రావాల్సిన భూమి, ఇతర పరిహారాలు అందించాలని సీఎం సూచించారని మంత్రి పినిపే విశ్వరూప్ వెల్లడించారు. భూమి లేని చోట భూసేకరణ చేసైనా భూమి ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పారని ఆయన తెలిపారు. అట్రాసిటీ కేసులు పెట్టిన వారికి సత్వర న్యాయం అందించాలని సీఎం సూచించారని పేర్కొన్నారు.

ప్రతి జిల్లాలో సమీక్ష సమావేశం నిర్వహించాలని తమని సీఎం ఆదేశించారని విశ్వరూప్ వెల్లడించారు. కలెక్టర్లు, ఎస్పీలు కూడా వారానికి ఒకరోజు ఎస్సీ వాడల్లో పర్యటించాలని.. తద్వారా ప్రభుత్వం వారి వెంట ఉందని భరోసా కల్పించాలని సీఎం చెప్పారని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రం ఏర్పడ్డాక ఇదే మొదటి సమావేశమని, గత టీడీపీ ప్రభుత్వ పాలనలో చంద్రబాబు ఒక్కసారి కూడా సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు. ఏడాదికి రెండు సార్లు జరగాల్సిన సమావేశం ఒక్కసారి కూడా జరగలేదని తెలిపారు. దళితుల పట్ల చంద్రబాబు చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చని మంత్రి విశ్వరూప్ విమర్శించారు.

**పోలీసులు వెంటనే స్పందిస్తున్నారు..**

గతంలో పోలిస్తే ఎస్సీ,ఎస్టీ కేసులు తగ్గాయని హెూంమంత్రి సుచరిత అన్నారు. విచారణ సమయం గతంలో 60 రోజులు ఉంటే ఇప్పుడు 50 రోజులకు తగ్గిందన్నారు.

అట్రాసిటీ కేసులపై పోలీసులు వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. గతంలో 3.6 శాతం విచారణలు పూర్తయితే ఇప్పుడు 7 శాతానికి పెరిగిందని

తరువాయి 2లో..

ఎన్నికల ప్రక్రియ పై విశ్వసనీయత పెరిగేలా

## విధులు నిర్వహించండి

### మైక్రో అబ్జర్వర్ లను కోరిన గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్ లు నిష్పక్షపాతంగా, నిర్భయంగా విధులు నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం నాడు స్థానిక వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో సూక్ష్మ పరిశీలకులుగా నియమితులైన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ ను నిశితంగా గమనించే బాధ్యతను మైక్రో అబ్జర్వర్ లపై ఉంచిందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల కోసం పోలింగ్, ఓట్ల లెక్కింపు, అనంతరం ఉప సర్పంచ్ ఎన్నికను జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం జారీ చేసిన నియమ, నిబంధనలను, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు.నియమ, నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగితే, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, ఆయా లోపాలను తమ నివేదిక లో పొందుపరచాలని కోరారు. అంతకుముందు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగార్జున సాగర్ నియమ నిబంధనలను వివరించారు.



ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందంజ

### ఏపీలో 3 ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు : కేంద్రం

న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులను ఆకట్టుకోవడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ సందర్భంగా ఏపీలో 3 ఎలక్ట్రానిక్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు గురువారం పార్లమెంట్‌లో వెల్లడించింది. చిత్తూరు జిల్లా శ్రీసిటీతో పాటు రేణిగుంట, ఏర్పేడులో క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఏపీ ప్రయత్నిస్తోందని పేర్కొంది. ఈ మేరకు పార్లమెంటులో ఇటీవల బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చింది. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 19 ఎలక్ట్రానిక్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ క్లస్టర్లతోపాటు మూడు కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది.

## గోవును పూజిస్తే తల్లిదండ్రులను పూజించినట్టే..

### విజయవాడ 'గుడికో గోమాత' కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

విజయవాడ: తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) చేపట్టిన గుడికో గోమాత కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. గోమాతలను దానం ఇచ్చేందుకు భక్తులు ముందుకొస్తున్నారు. కాశీ విశ్వేశ్వర ఆలయానికి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీదగా కపిల గోవును గాయత్రీ సొసైటీ అందజేసింది. గోపూజ నిర్వహించి ఆలయానికి గోమాతను టీటీడీ ఛైర్మన్ అప్పగించారు. గోపూజలో దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గోవును

తరువాయి 2లో..




# వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

## బీజేపీకి సీపీఐ(ఎం) హెచ్చరిక

విశాఖపట్నం : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను వ్యూహాత్మక అమ్మకం పేర నూరుశాతం విదేశీ, స్వదేశీ, బహుళజాతి సంస్థకు అమ్మేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయించటాన్ని సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు తీవ్రంగా ఖండించారు. ఈ దుర్మార్గ చర్యను వెంటనే ఉపసంహరించాలని లేదంటే వైజాగ్‌స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటామని బిజెపికి హెచ్చరించారు. గురువారం సిపిఐ(ఎం) గ్రేటర్‌విశాఖనగర కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద మోడీ చర్యపై నిరసన కార్యక్రమం చేపట్టింది.

ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఆనాడు ఆంధ్రరాష్ట్ర ప్రజలు పోరాడి 32 మందిప్రాణ త్యాగంతో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ సాధించుకున్న విషయాన్ని బిజెపి గుర్తుంచుకోవాలన్నారు. ఈ పరిశ్రమస్థాపనకోసం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో పార్టీ జెండాకు అతీతంగా పెద్దఎత్తున కమ్యూనిస్టులు, ఇతర రాజకీయపార్టీలు, విద్యార్థి, యువజనులు పోరాడారన్నారు. స్టీల్‌ప్లాంట్ విభజన ఆంధ్రరాష్ట్రంలో అతి పెద్దపరిశ్రమ. స్టీల్‌ప్లాంట్‌లో 40వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తుంటే దానిపై పరోక్షంగా ఆధారపడి బ్రతుకుతున్న వారు మరో లక్షన్నర కుటుంబాన్నారు. 22వేల ఎకరాలభూమిని ఈ ప్రాంత ప్రజలు త్యాగంచేసారన్నారు. విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి స్టీల్‌ప్లాంట్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఉద్యోగ కల్పనతో పాటు దేశ ఆర్థిక స్వావలంభనకు కూడా ఉపయోగపడుతోందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలని గత ఇరవైఏళ్ళ నుండి కార్మికులు పోరాడుతుంటే గనులు కేటాయించకుండా బిజెపి ద్రోహం చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం సొంతగనులు స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించకపోవడం ఏడాదికి 3వేల కోట్ల రూపాయలు భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంలేకుండానే తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని, విస్తరణను సాధించిందన్నారు.

ఏ పరిశ్రమలేని గాలిజనార్ధనరెడ్డికి గనులు కేటాయించి శతకోటీశ్వరడుని చేసిందన్నారు.

స్టీల్‌ప్లాంట్‌ను అమ్ముతామని బిజెపి క్యాబినెట్‌లో నిర్ణయం చేయడాన్ని ఆంధ్ర రాష్ట్ర బిజెపి నాయకులు ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం తక్షణం నరేంద్రమోడీకి లేఖ వ్రాసి స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని వెనుక్కుతీసుకోవాలని హెచ్చరించాలని డిమాండ్ చేసారు. ప్రతిపక్ష టిడిపి కూడా మోడీ దివాళాకోరు చర్యకు వ్యతిరేకంగా ఉద్యమానికి కలిసి రావాలని కోరారు. గాజువాక ప్రాంతం నుండి పోటీచేసిన జనసేన నాయకుడు ఈ ప్రాంత ప్రజానీకం పక్షాన ఉంటారా? బిజెపి పక్షాన ఉంటారో తేల్చుకోవాలని సవాల్‌విసిరారు. విశాఖ ఉక్కు కర్మాగారంలోకి ప్రవేట్‌వాడిని రానీయకుండా అడ్డుకునే సత్తా విశాఖప్రజానీకానికి, కార్మికవర్గానికి ఉందని బిజెపికి హెచ్చరించారు. దేశ ఆర్థికవ్యవస్థకు పట్టుకొమ్మల్కైన ప్రభుత్వరంగ సంస్థలను రక్షించుకోవడంకోసం అన్ని పార్టీలు , ప్రజాసంఘాలు కలిసిరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్కేఎస్వీ కుమార్, బి.జగన్, నాయకులు ఎం.సుబ్బారావు, స్వతంత్రకుమార్, కె.ఎం.కుమార్ మంగళం, పోలేశ్వరరావు, ఆర్పీరాజు, గౌరీష్, కె.కుమారి, పి.వెంకటరావు, అనపర్తి అప్పారావు, జి.ప్రియాంక, రాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ వాక్సిన్ వేసుకున్న కలెక్టర్ నివాస్



శ్రీకాకుళం : జిల్లా కలెక్టర్ జె నివాస్ కోవిడ్ వాక్సిన్ ను వేయించుకున్నారు. శ్రీకాకుళం పట్టణంలో బర్మా కాలనీలో ఉన్న హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లో గురు వారం భారత్ బయోటెక్ తయారు చేసిన కో వాక్సిన్ టీకాను వేయించుకున్నారు. బర్మా కాలనీ సచివాలయ హెల్త్ సెక్రటరీ ఎం.ధనలక్ష్మి ఈ టీకాను కలెక్టర్ కు వేసారు. కో వాక్సిన్ టీకాను వేయడం జరిగిందని, 28 రోజుల తరువాత మరల ఇప్పుడు వేసుకున్న కో వాక్సిన్ టీకాను మాత్రమే తీసుకోవాలని ధనలక్ష్మి జిల్లా కలెక్టర్ కు సూచించారు. టీకా తీసుకున్నప్పటికి మాస్కు ధారణ వదలరాదని, భౌతిక దూరం పాటించాలని, చేతులు తరచూ శుభ్రపరచుకోవాలని ఆమె సూచించారు. టీకా తీసుకొనుటకు హెల్త్ అండ్ వెల్ నెస్ కేంద్రానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సి.చంద్ర నాయక్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి.జగన్నాథ రావు స్వాగతం పలికి టీకా ఇస్తున్న వివరాలను తెలిపారు. టీకా తీసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ అబ్జర్వేషన్ రూమ్ లో 30 నిమిషాల పాటు విశ్రాంతి తీసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ భారత దేశంలో తయారైన కోవాక్సిన్ టీకాను తీసుకోవడం గర్వంగా ఉందన్నారు. టీకా తయారీలో భారత దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఇతర దేశాలకు వాక్సిన్ సరఫరా చేస్తుందని, అనేక దేశాలు వాక్సిన్ కావాలని ముందుకు వస్తున్నాయని వాటికి సరఫరా చేయుటకు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో జనవరి 16వ తేదీన వైద్యులు, వైద్య సిబ్బందికి వాక్సిన్ ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఇప్పటికి 14 వేల మంది వైద్య సిబ్బంది టీకా తీసుకున్నారని చెప్పారు. ఫ్రంట్ లైన్ వర్కర్లకు టీకా ఇచ్చే కార్యక్రమం జిల్లాలో ప్రారంభమైందని ఇప్పటికి 27 వేల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు.

టీకా వలన ఎటువంటి ఇబ్బందులు కలగలేదని, సురక్షితమైనదిగా ఇప్పటి వరకు ఉందని ఆయన పేర్కొన్నారు. దశల వారీగా టీకా అందరికి అందుతుందని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రత్యేక అధికారి పి.వి.ఎస్.ప్రసాద్, డిటిటి పి.ఓ డా.జె.కృష్ణమోహన్, రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమం సమన్వయ అధికారి డా.కె.అప్పారావు, నగర పాలక సంస్థ ఆరోగ్య అధికారి డా.ఎం.వెంకటరావు, పర్యవేక్షకులు బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 71వ వార్డులో రహదారుల పనులకు శంకుస్థాపన



గాజువాక: జీవీఎంసీ 71వ వార్డులో రహదారుల నిర్మాణ పనులకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ స్థానికుల అభ్యర్ధన మేరకు పైడితల్లి మ్మ గుడి పక్కన ఉన్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సుమారు 12 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. త్వరతిగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు, గుత్తేదారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్6 జెడ్సీ శ్రీధర్, జీవీఎంసీ సిబ్బంది, వైకాపా నేతలు చీకటి అప్పారావు,గ్రామ కమిటి సభ్యులు, నాగేశ్వరరావు , బోండా అప్పారావు ,బోండా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో ఫండ్‌కి అజయ్‌రెడ్డి విరాళం

కాకినాడ : రోటరీ పోలియో ఫండ్‌కు రోటరీ గోల్డెన్ జూబ్లీ ఇన్‌కమింగ్ అధ్యక్షులు బి. అజయ్ రెడ్డి 25వేల రూ॥ చెక్కును రోటరీ గవర్నర్ ఎమ్. సతీష్‌బాబుకు అందజేసారు. రోటరీ వృద్ధాశ్రమంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో అజయ్ రెడ్డి ఈ చెక్కును అందజేసారు. అనంతరం రోటరీ గవర్నర్ సతీష్ బాబు మాట్లాడుతూ పోలియో నిర్మూలించిన రోటరీదేనని ప్రస్థావిస్తూ పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లో పోలియో నిర్మూలనకు కృషి జరుగుతోందని చెప్పారు. భారతదేశానికి పరిశరదేశాలలో ఈ మహ్మారివ్యాధి లక్షణాలు ఉండడంవల్ల ముందుజాగ్రత్త చర్యగా పోలియో వ్యాక్సిన్ మందులను 5 సం॥ పిల్లలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో ఈ పోలియో నిర్మూలన మహ్మారిని తరిమికొట్టేందుకు చేస్తున్న ప్రయత్నం ఎంతో విజయవంతం అయిందని చెప్పారు. పోలియో నిర్మూలన అనంతరం రోటరీ మరో ఛాలెంజ్‌గా బాలికా ఆరోగ్యంతోపాటు మరియు దృష్టి, స్వయం ఉపాధి అవకాశాల పెంపుదలపై దృష్టిపెట్టిందన్నారు. రోటరీ క్లబ్‌లు అన్ని అనేక సేవాకార్యక్రమాలను నిరంతరం చేస్తూ సామాజిక బాధ్యతను నెరవేరుస్తునాష్ట్రరని చెప్పారు. అనేక కార్యక్రమాలలోను చేయూతను ఇచ్చారని గుర్తు చేశారు.

మొదటి పేజీ తరువాయి

# బాధితుల పరిహారంపై దృష్టి పెట్టాలి

సుచరిత పేర్కొన్నారు.

**ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్‌ను మరింత బలోపేతం..**

ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్‌ను మరింత బలోపేతం చేస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బాధితుల పరిహారంపై దృష్టి పెట్టాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారని తెలిపారు. బాధితులకు ఇవ్వాల్సిన భూమి, ఇతర పరిహారాలు అందించాలని, భూమి లేనిచోట భూసేకరణ చేసైనా భూమి ఇవ్వాలని సూచించారని మంత్రి సురేష్ వెల్లడించారు.

# గోవును పూజిస్తే తల్లిదండ్రులను పూజించినట్టే..



పూజిస్తే ముక్కోటి దేవతలు, తల్లిదండ్రులను పూజించినట్టేనని ఆయన తెలిపారు. గోమాత విశిష్టతను తెలియచేసేందుకు గుడికో గోమాత కార్యక్రమం చేపట్టామని వివరించారు. నాలుగు రాష్ట్రాల్లో 'గుడికో గో మాత' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఆలయ నిర్వాహకులు ముందుకొస్తే ఆవును,దూడను టీటీడీ అందచేస్తుందన్నారు. టీటీడీ ఖర్చులతోనే ఆలయాలకు గోవులను చేరుస్తామని చెప్పారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం కల్యాణమస్తు కార్యక్రమాన్ని నిలిపివేసిందని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనతో త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఆర్థిక స్థోమత లేని పేద జంటలకు తాళిబొట్టు, బట్టలు అందచేసి వివాహాలు జరిపిస్తామని చెప్పారు. అందరికీ వెంకన్నను చేరువ చేసేందుకు టీటీడీ ఆధ్వర్యంలో 500 దేవాలయలను నిర్మించాలని సీఎం వైఎస్ జగన్ సంకల్పించారని తెలిపారు. త్వరలోనే ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. కరోనా కారణంగా ఆలయాల నిర్మాణం ఆలస్యమయిందని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# కేన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించినపుడే నివారణ సాధ్యం

## కేన్సర్ పై అవగాహన సదస్సులో గీతం వైస్ ఛాన్సలర్



విశాఖపట్నం : కేన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వారిసంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోందని ప్రాథమిక దశలోనే స్కీనింగ్ పరీక్షలద్వారా గుర్తించ గలిగితే సురక్షితంగా బయట పడవచ్చునని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభిప్రాయపడ్డారు. ప్రపంచ కేన్సర్ దినం సందర్భంగా గీతం ఆసుపత్రి గైనకాలజీ విభాగంలో మహిళలకు ఉచితంగా నిర్వహించిన కేన్సర్ పరీక్షల శిబిరాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. కేన్సర్ పై అవగాహనను పెంచేందుకు గీతం ఆసుపత్రి ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మారుతున్న జీవనశైలి, వాతావరణ మార్పుల ప్రభావం శరీరంలోని కణాలలో మార్పునకు ఏ విధంగా దారితీస్తోందో వాటికి కేన్సర్ కు మధ్య గల సంబంధాన్ని పరిశోధకులు అధ్యనం చేయాలని సూచించారు.

హెూమి బాబా కేన్సర్ ఆస్పత్రి మాజీ డైరక్టర్ డాక్టర్ రఘునాధ రావు మాట్లాడుతూ రానున్న ఐదేళ్ళలో కేన్సర్ కేసులు, కేన్సర్ మరణాలు పెరగనున్నాయన్నారు. విశాఖలో రొమ్ము కేన్సర్ కేసులు ఎక్కువ అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో గల 180 ప్రయొగ శాలల ద్వారా కేన్సర్ అట్లాస్ ను ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. కేన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించక పోవడం వల్ల చికిత్స ఆర్థిక భారంగా మారి మరణాలు పెరుగుతున్నాయన్నారు. పేద ప్రజల కేన్సర్ చికిత్సకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించా లన్నారు. కిమ్స్ గైనకాలజీ విభాగం వైద్యురాలు డాక్టర్ డి.లీల మాట్లాడుతూ దేశంలో ఏటా లక్షా 62వేల మంది మహిళలు రొమ్ము కేన్సర్ బారిన పడుతుండగా అందులో 87 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. వీరిలో మధ్య వయస్కులైన మహిళలే అధికమన్నారు. కేన్సర్ పై ప్రాథమిక అవగాహనతో దీనిని నివారించవచ్చునని తెలిపారు. గీతం సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొత్తగా వాతావరణ్ళలోకి ప్రవేసిస్తున్న విద్యుత్ అయస్కాంత తరంగాలు, జీవన శైలిలో మార్పులు కేన్సర్ కేసుల పెరుగుదలకు కారణం అన్నారు.

గీతం అకడమిక్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వరియార్, జిమ్ సర్ ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, గీతం బయొటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ సి.సురేఖ, కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మళ్ళ రామారావు, గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ పై అవగాహన కల్పిస్తూ గీతం మహిళా సాధికారత విభాగం ముద్రించిన కరపత్రాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఆవిష్కరించారు. కేన్సర్ ఉచిత స్కీనింగ్ శిభిరంలో దాదాపు 65 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు.

## ముందస్తు నిర్ధారణ ద్వారా కేన్సర్ నుంచి విముక్తి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ

శ్రీకాకుళం : ముందస్తు నిర్ధారణ ద్వారా కేన్సర్ నుండి విముక్తి పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం గవర్నమెంట్ జెనరల్ హాస్పటల్ లో కేన్సర్ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనిషి ప్రాణం చాలా విలువైనదని, ప్రతీ ఏటా కేన్సర్ మహమ్మారి ద్వారా లక్షలాది మంది మరణించడం జరుగుతున్నదన్నారు. కాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధి మాత్రం కాదన్నారు. డిటెక్షన్-ప్రివెన్షన్-క్యూర్ అనగా నిర్ధారణ, నివారణ, నయం చేయడం అనే మూడు అంశాల ద్వారా కేన్సర్ నుండి దూరం కావచ్చునన్నారు. కేన్సర్ అనేది ఏ అవయవానికైనా రావచ్చునని అన్నారు. వంశపారంపర్యంగా వచ్చే సూచనలు చాలా తక్కువగా వుంటాయన్నారు. మంచి ఆరోగ్యకరమైన అలవాట్లు, మంచి జీవనశైలి వున్నా కూడా కేన్సర్ వస్తున్నదన్నారు. రోజుల తరబడి నిలువ వున్న పదార్థాలు, రసాయనాలు ఎక్కువగా వాడిన ఆహార పదార్థాలను, తీసుకోవడం వలన కేన్సర్ వస్తుందన్నారు. పొగాకు, ఖైనీలు వాడడం ద్వారా గొంతు కేన్సర్ సోకుతుందన్నారు. కల్తీ పదార్థాలను, బాగా పాడయిన పదార్థాలను తినడం కూడా ఒక కారణం అన్నారు. దీనిపై వినియోగదారుల చట్టాన్ని కాని, తహశీల్దార్ ను కాని, గ్రామ పంచాయితీ లో కాని ఫిర్యాదు చేయవచ్చునన్నారు. కేన్సర్ ను ప్రారంభ దశలో గుర్తించి, ట్రీట్ మెంట్ ఇవ్వడం ద్వారా కాన్సర్ తగ్గుతుందన్నారు. వైద్యులు ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కలిగించాలన్నారు. తద్వారా ప్రజలకు కేన్సర్ వ్యాధి పట్ల భయం పోతుందన్నారు. రిమ్స్ కాలేజీ సూపరెంటెండెంట్ డా. ఎ. కృష్ణమూర్తి, మాట్లాడుతూ, కేన్సర్ వ్యాధి ప్రాణాంతకం కాదన్నారు. ప్రారంభ దశలో గుర్తించగలిగితే ట్రీట్ మెంటు చేసి నయం చేయవచ్చునన్నారు.

# అవగాహనతో కేన్సర్ వ్యాధికి దూరం



శ్రీకాకుళం : కేన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శఖ అధికారి డా.కె.సి.చంద్ర నాయక్ పిలుపునిచ్చారు. గురు వారం కేన్సర్ దినోత్సవం సందర్భంగా జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ర్యాలీకి డి.ఎం.హెచ్.ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రనాయిక్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు అవగాహన ముఖ్యమని అన్నారు.

పొగాకు, గుట్కా, ఖైనీ, మద్యం సేవిచండం వంటి వ్యసనాల వలన కేన్సర్ వ్యాధి వస్తుందని పేర్కొన్నారు. ప్రజలు పొగాకు, గుట్కా, ఖైనీ వంటివి తీసుకోరాదని ఆయన కోరారు. కేన్సర్ వ్యాధి సోకితే దీర్ఘకాలం ఆసుపత్రిలో చికిత్స పొందాలని, ఖర్చుతో కూడినదని పేర్కొన్నారు. అనారోగ్యం బారీన పడటంతోపాటు కుటుంబం ఆర్థికంగా బాగా నష్టపోతుందని ఆయన వివరించారు.

కిమ్స్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ జి.సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ నిర్ధారించడానికి కావలసిన అన్ని వసతులు జెమ్స్ లో ఉన్నాయన్నారు. క్యాన్సర్ కొరకు ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెమ్స్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మి లలిత, సూపరింటిండెంట్ డా.మల్లిఖార్జున, వైద్యులు డా.కె.సుధీర్, డా.శ్రీనివాసులు, మెడికల్ ఆంకాలజిస్టు డా.పైడి వెంకటేష్, రేడియోలజీ ఆంకాలజిస్టు డా.ఎం.వెంకట రమణ, రెసిడెంట్ మెడికల్ అధికారులు డా.ప్రవీణ్, డా.బాలమురళి, రోటరీ క్లబ్ సభ్యులు మంత్రి వెంకట స్వామి, డా.ఎం.ఆర్.కె.దాస్, స్టార్ వాకర్స్ సభ్యులు జి.ఇందిరా ప్రసాద్, ఎస్.జోగినాయుడు, కె.వి.రమణ మూర్తి, ఆర్.వెంకట రమణ, బాక్సింగు కోచ్ ఎం.ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఆలయాల నిర్మాణానికి శ్రీకారం

## టీటీడీ ఈవో డాక్టర్ జవహర్‌రెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్: హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో 500 ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు టీటీడీ ఈవో డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో బుధవారం సమరసత సేవా ఫౌండేషన్, సంస్కృతి సంవర్ధిని సంస్థల ప్రతినిధులు, ధర్మప్రచార పరిషత్ అధికారులతో ఈవో సమావేశమయ్యారు.

ఆయన మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్, సంస్కృతి సంవర్ధిని సంస్థల ద్వారా రెండో విడతలో 500 ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని టీటీడీ నిర్ణయించినట్లు తెలిపారు. సమరసత సేవా ఫౌండేషన్ నిర్వహిస్తున్న బాలవికాస కేంద్రాలకు ఆధ్యాత్మికత, దేశభక్తిని పెంపొందించే పుస్తకాలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. నూతనంగా నిర్మించే ఒక్కో ఆలయానికి టీటీడీ రూ.10 లక్షల వరకు సమకూర్చనున్నట్లు ఈవో తెలిపారు.

# క్యాన్సర్ పట్ల భయం వద్దు

## - ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి



విశాఖపట్నం : నేడు ప్రపంచ కేన్సర్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి మాట్లాడుతూ ఎవరికైనా సరే క్యాన్సర్ సోకింది అంటే అందుకు కారణం వారి శరీర కణాలు శక్తిమంతంగా లేకపోవడమేనని, కణాలు గట్టిగా ఉండాలంటే ముందు మన మైండ్సెట్ చక్కగా ఉండాలని ఆమె అన్నారు. మన ఆలోచనలు తీరును బట్టే మన శరీర కణాలు స్పందిస్తాయని, మనలో చెడు ఆలోచనలు, పగ, ప్రతీకారాలు, ద్వేషాలు వంటివి పెరిగితే ఆటోమేటిక్గా మన శరీరం మొత్తం చెడిపోతుందని, కణాలన్నీ ఆగ్రహావేశాలతో రగిలిపోతూ శరీరం పాడైపోతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు అని ఆమె తెలిపారు .అదే సమయంలో జాలి, కని కరం, మానవత్వం, దయాగుణం, పంచేగుణం, మెచ్చుకునే గుణం వంటివి మనలో పెరిగితే అప్పుడు మన మనస్సు ఎంతో ఆహ్లాదంగా మారుతుందని, తద్వారా మన ఆరోగ్యం మెరుగై, కణాలన్నీ ఉత్తేజంగా మారి క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా బలంగా తయారవుతాయని క్యాన్సర్ ట్రీట్మెంట్ ఫెసిలిటీస్ అఫ్ అమెరికా పరిశోధకులు చెబు తున్నారని పద్మావతి చెప్పారు. మనలో ప్రతీకార జ్వాలలు, స్వార్థాలు పెరిగినప్పుడు మన శరీరానికి హాని చేసే కార్టీ స్టాల్,అడ్రినలిన్ రసాయనాలు ఎక్కువగా రిలీజ్ అవడం వలన మంచి కణాల సంఖ్య తగ్గిపోతుంది అని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, మనకు ఎవరైనా బాధ కలిగిస్తే వారిని పదే పదే తలుచుకుంటూ రగిలిపోవడం కంటే అలా జాలి తలస్తే, మనసులో ఉన్న ఒత్తిడి మొత్తం దిగిపోయి.. శరీరంలో కణాలన్నీ ఆహ్లాదకరంగా మారి... రోగాల్ని ఎదుర్కొనేందుకు శక్తివంతంగా మారు తాయని శాస్త్రవేత్తలు చూస్తున్నారని ఆమె చెప్పారు. అంతే కాకుండా మన సహనాన్ని పెంచుకోవాలని, గతం గతమే. దాన్ని మార్చ లేము అనే ఆలోచనతో అలవరచుకోవడం ద్వారా క్యాన్సర్ లాంటి వ్యాధులను దూరం చేయగలమని ఆమె తెలిపారు. ట్రీట్మెంట్ కోసం లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి, విదేశాలకు వెళ్లి ...అత్యంత మెరుగైన ట్రీట్మెంట్ తీసుకున్న.... చాలా మంది చనిపోతున్నారు అని అన్నారు. అలాంటి వ్యాధి సోకకుండా చేసుకుంటే ఎంతో మేలు. సంతోషంగా, ప్రశాంతంగా, మెలగడమే చక్కని పరిష్కా రమని పద్మావతి తెలిపారు.

## కేజీహెచ్ పారామెడికల్ స్టాఫ్, నర్స్ ల సమస్యలపై మంత్రికి వినతి

విశాఖపట్నం : డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కేజీహెచ్ మరియు ఇతర పారామెడికల్ స్టాఫ్, నర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర యువజన శాఖ మంత్రి ముత్తం శెట్టి ని కలిసారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నగర కార్యదర్శి రాజు మాట్లాడుతూ కరోనా కాలంలో రోజూ 8,9 గంటలు పూర్తిగా పిపిఈ కిట్స్ ధరించి ప్రాణాలు లెక్క చేయకుండా వీరు పని చేయడం జరిగిందన్నారు. కుటుంబానికి దూరంగా ఉండి నగరంలో రూమ్స్ తీసుకొని విధులు నిర్వహించారు. వీరికి ఆరు నెలలు కాలం పని అని చెప్పి ఐదు నెలలు పని చేసిన తర్వాత ఎటువంటి సంప్రదింపులు లేకుండా తొలగించడం జరిగిందన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కరోనా వారియర్స్ పని చేస్తే వాళ్ళకి సరైన గుర్తింపు లేదన్నారు. విధుల నుంచి తొలగించిన వారిని వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే వీళ్ళకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరు సర్వీస్ చేసిన కాలానికి సర్వీస్ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. పారామెడికల్ మరియు నర్సులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. భవిష్యత్తులో జరిగే రిక్రూట్మెంట్స్ కు వెయిటేజీ మార్క్స్ ఇవ్వాలని కోరారు. ఎన్ హెచ్ ఎమ్ మరియు యు పి హెచ్ సి రిక్రూట్మెంట్లో %ఎశీజఱు%19 స్టాఫ్ నర్స్ మరియు పారామెడికల్ స్టాఫ్ కు ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని అడిగామన్నారు. మంత్రికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి మణికంఠ, శ్రీను, లక్ష్మి, నిర్మలా రాణి నాయకత్వం వహించారు.

## వాంబే కోలనిలో

# 31వ వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి పర్యటన



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 31 వ వార్డు టీడీపీ కార్పోరేటర్ అభ్యర్థి వానపల్లి రవికుమార్ గురు వారం కనకలదిబ్బ వాంబే కోలని పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. వార్డులో నెలకొన్న సమస్యలను వార్డు ప్రజానీకాన్ని ఆడిగి తెలుసుకున్నారు. కోలని పరిసర ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయినందున దోమలు అధికంగా ఉన్నాయని, పలురకాల వ్యర్థాలతో ఆ ప్రాంతం దుర్వాసనతో ఉందని స్థానికులు రవికుమార్ ముందు వాపోయారు. వెంటనే జీవీఎంసీ షానిటరీ విభాగం అధికారు లతో చర్చించి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. కరోనా నేపథ్యంలో వార్డు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆయన చూచించారు. వార్డులో మరే ఇతర సమస్యలున్నా తమదృష్టికి తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో వార్డు కార్యదర్శి సారిపల్లి మహేష్, కనకరాజు, అప్పారావు, మణి, నాయుడు, బంగారమ్మ, అప్పల నర్సమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విభాగాలను తనిఖీ చేసిన ప్రిన్సిపాల్

## - తరగతులు పటిష్టంగా నిర్వహించాలి



విభాగాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్ర కర్మార్కర్

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ గురువారం ఉదయం కళాశాల పరిధిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఉదయం ఆయన సోషల్ సైన్సెస్ భవనంలోని షోషియాలజీ, సోషల్ వర్క్, జర్నలిజం, థియేటర్ ఆర్ట్స్, సంగీతం, జపాన్ ఇన్ఫర్మేషన్ సెంటర్ విభాగాలను తనిఖీ చేశారు. ఆచార్యులు, పరిశోధకులు, సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించారు. ఆచార్యులు సెలవుపై వెళ్లిన సందర్భంలో విద్యార్థులకు మరొక ఆచార్యులు పాఠం చెప్పే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. తరగతుల నిర్వహణ పటిష్టంగా జరగాలని తెలిపారు. విద్యార్థులు నిత్యం తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. తరగతుల నిర్వహణ, సిలబస్, కాలపట్టిక వంటివి పరిశీలించారు. విభాగాలలో అందిస్తున్న కోర్సులు, తరగతుల నిర్వహణ తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సైతం వర్సిటీ వసతులను, ఆచార్యుల నిపుణతను పూర్తి స్థాయిలో వినియో గించుకోవాలన్నారు. విశ్వ విద్యాలయంలో ఉన్న పూర్తి కాలాన్ని జ్ఞాన సముపార్జనకు, ఉన్నతంగా ఎదగడానికి ఉపయోగించుకోవాలన్నారు.

# యువకుని అనుమానాస్పద మృతి





కంచరపాలెం : అనుమానాస్పదంగా ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఒకటో పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. రెలివీధిలోని పెయిన్ దొర పేటలో నివాసముంటున్న అమర ప్రసాద్(20) పదో తరగతి వరకు చదువుకుని, ప్రస్తుతం స్థానిక ఫిషింగ్ హార్బర్ లోని పాకింగ్ విభాగంలో సహాయకునిగా పని చేస్తున్నాడు. బుధవారం నుండి అమరప్రసాద్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో అతని తలి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా గురువారం తెలవారుజామున ఫిషింగ్ హార్బర్ సమీపంలోని ఐస్ ఫాక్టరీలో అమరప్రసాద్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉండడాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమారం నిమితం కెజిహెచ్ మార్చురీకి తరలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది. సీఐ వెంకటనారాయణ నేతృత్వంలో ఒకటో పటణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జెఎల్‌కు ఎంపికైన

# విద్యార్థులకు అభినందన

## - వర్సిటీ నుంచి ఆరుగురు ఎంపిక



జెఎల్‌గా ఎంపికైన విద్యార్థులతో విభాగాధిపతి జర్రా అప్పారావు తదితరులు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆర్ట్స్ కళాశాల పరిధిలోని తెలుగు విభాగంకు చెందిన ఆరుగురు పరిశోధకులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జూనియర్ లెక్చరర్(జెఎల్) ఉద్యోగాలకు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 ఉద్యోగాలు భర్తీ చేయగా, వీరిలో 6గురు ఏయూ నుంచి ఎంపిక కావడం గర్వకారణం. ఈ సందర్భంగా జెఎల్‌గా ఎంపికైన విద్యార్థులను తెలుగు విభాగంలో ఉదయం సత్కరించారు. విద్యార్థులు తమ ప్రతిభతో ఉపాధి అవకాశాలను పొందడం పట్ల విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు హర్షం వ్యక్తం చేశారు. జెల్‌గా ఎంపికైన విద్యార్థులు ఎస్.రమణ, ఎల్.ప్రశాంత్, టి.మానస కుమారి, డాక్టర్ ఎన్.శివ కుమార్, ఏ.సాయిరాం, పి.రాజేశ్వర రావులను అభినందించారు.

# 61వ వార్డులో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కర పత్రాల పంపిణీ



ములగాడ : 61వ వార్డ్ లో ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియజేస్తూ టీడీపీ ప్రభుత్వం లో చేసిన అభివృద్ధి, అప్పటి పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు గుర్తుచేస్తూ కరపత్రాలను అందజేశారు. 61వార్డ్ తేదేపా శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 61వ వార్డ్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థిణి సర్వసిద్ధి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, విధానాలు ప్రజలకు పూర్తిగా వ్యతిరేకమని విమర్శించారు. వార్డ్ తెదేపా అధ్యక్షుడు మజ్జి సోమేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ప్రజలకు పంచుతున్నారని మండిపడ్డారు. తెదేపా సీనియర్ నాయకులు కాకి పొలిరెడ్డి మాట్లాడుతూ ఒక చేతితో ఇచ్చి మరొక చేతితో లాక్కుంటున్న వైకాపా ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జగదంబ, సి హెచ్ సత్యనారాయణ, పంచదార్ల ఎల్లారావు, వురుకూటీ చిన్నారావు, నడిపూరి సత్యం, ఎన్.శ్రీనివాస రావు, ఎన్ సన్యాసిరావు, వి పైడిరాజు, వి అప్పారావు, బి కన్న, ఇతర మహిళ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



అల్లిపురం 32 వ వార్డు చెరువు గట్టు ప్రాంతనికి చెందిన శైలజ అనే 17 సంవత్సరాల అమ్మాయికి బోన్ మేరో (ఎముకల కాన్సర్) వ్యాధితో బాధపడుతుంది. ప్రతి నెల ఖచ్చితంగా ప్లేట్ లేటెస్, రక్తం ఎక్కించాలి. ఇది చాలా ఖర్చుతో కూడిన పని. విషయం తెలుసుకున్న వెంటనే నేను (పంపాన రాజ్యలక్ష్మి) వెళ్లి ఆర్థికంగా వెనుకబడి వాళ్లకు 3 నెలలు మందుల ఖర్చుల డబ్బులు ఇవ్వడం జరిగింది. శైలజ కు ఆర్థికంగా మన తెలుగుదేశం తరపున కూడా సహాయం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ కార్యక్రమంలో 32 వార్డు టిడిపి అధ్యక్షులు అల్లిపిల్లి అప్పారావు (జగ్గ), యల్లపు శ్రీను పాల్గొన్నారు.

# 59వార్డులో వైకాపా తీర్థం పుచ్చుకున్న తెదేపా నాయకులు



ములగాడ : విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59 వ వార్డు పాత చెకపోస్ట్,హిమాచల్ నగర్, హనుమాన్ నగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల లక్ష్మి, లెంక కనక, కురిళ్ల వరలక్ష్మి,రెడ్డి పైడిరాజు, వేమిరెడ్డి ప్రసాద్లను వార్డు వైకాపా అధ్యక్షులు పుర్రె. సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో వైకాపా కండువా వేసుకున్నారు. పార్టీ క్యాంప్ కార్యాలయం లో పశ్చిమ వైకాపా ఇంచార్జ్ డాక్టర్ మళ్ళా విజయ ప్రసాద్ వారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మళ్ళా మాట్లాడుతూ వైకాపా అనుసరిస్తున్న విధానాలు, అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పట్ల రాష్ట్ర ప్రజలే కాకుండా, ప్రతిపక్ష పార్టీల నేతలు,కార్యకర్తలు ఆకర్షితులు అవుతుండడం శుభ పరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాజు, జగ్గయమ్మ శ్రీను, పుర్రె అప్పారావు, ఎండీ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు చర్యలు

# తీసుకుంటున్నాం

## డిఐజి రంగారావు



కొయ్యూరు : పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని డీఐజీ రంగరావు అన్నారు. కొయ్యూరు మండ లం కంతారంలో ఎస్పీ కృష్ణా రావుతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమావేశ మయ్యారు. పంచా యతీ ఎన్ని కల్లో అందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వేయా లన్నారు. ఎవరి ప్రలోభాలకు గురికా వద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వ హణకు అందరూ సహకరిం చాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా వుండి కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఏఎస్పీ తూహిన్‌సిన్హా పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలే టీడీపీని గెలిపిస్తాయి



## టీడీపీ ఎమ్మెల్సీ నాగ బుద్ధ జగదీశ్వరరావు

మాకవరపాలెం : వైసీపీ ప్రభుత్వం హయాంలో చేసిన అరాచకాలే స్థానిక ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తాయని టిడిపి ఎమ్మెల్సీ నాగ బుద్ధ జగదీశ్వరరావు అన్నారు. గురువారం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం, భీమబోయినపాలెం, రాచపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు..వైసిపి పాలనలో దేవాలయాలు, పేదలపై దాడులు తప్ప రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడంలేదన్నారు.

## అప్పన్న భక్తులకు

# అన్నప్రసాద వితరణ తిరిగి ప్రారంభం



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తులకు అన్న ప్రసాదం తిరిగి గురువారము నుండి ఆలయ అధికారులు అందుబాటులోకి తెచ్చారు గత ఏడాది మార్చి నుండి కారోన నేపథ్యంలో అన్నప్రసాద వితరణ ఆపేసిన అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులు నేపథ్యంలో తిరిగి ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యకరమానికి దేవస్థానం ఈ ఓ డి వేంకటేశ్వర రావు హాజరై భక్తులకు ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో.....

ఆలయ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఇంజనీరింగ్ పని**

టెండరు ప్రకటన నెం. eT-East-WAT-04-2021, తేదీ. 29.01.2021

**పని పేరు:** వాల్తేరు డివిజన్ యొక్క పలాస-విశాఖపట్నం మెయిన్ లైను నందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/శ్రీకాకుళం రోడ్ వారి పరిధిలో శ్రీకాకుళం రోడ్ స్టేషన్ మరియు నౌపడ స్టేషన్ వద్ద ప్రస్తుతమున్న ఫుట్ ఓవర్ వంతెనలును కొత్త ఫుట్ ఓవర్ వంతెనలతో (స్టైయిన్ లెస్ స్టీల్ గిర్డర్లు) రీప్లేస్‌మెంట్ చేయుట.

**సుమారు పని విలువ:** ₹7,08,81,242.90,

పని పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:**

22.02.2021న 1330 గంటలకు

పోస్టు/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లును తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు అన్నియూ చెల్లుబాటు కానివిగా పరిగణిస్తారు మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తప్పక తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది. పై ఇ-టెండర్లు యొక్క పూర్తి సమాచారంతోపాటు ఇ-టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-521/L/20-21

# విజయభాను

## సంపాదకీయం

### మహిళపై వివక్షకు విద్యయే విరుగుడు

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవనీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

## కేన్సర్ పై గీతం నర్సింగ్ విద్యార్థినుల భారీ ర్యాలీ




సాగర్‌నగర్ : ప్రపంచ కేన్సర్ దినం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో కేన్సర్ అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సపాల్ డాక్టర్ ఎస్.కనకలక్షిమి ర్యాలీని ప్రారంభించారు. వివిధ రకాల కేన్సర్లపై నర్సింగ్ విద్యార్థినులు బ్యానర్లను ప్రదర్శించారు. వీధి నాటికల ద్వారా ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఓమేగా ఆసుపత్రి చీఫ్ అంకాలజిస్ట్ డాక్టర్. రమాదేవి కేన్సర్ నివారణపై ప్రసంగించారు.

కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.అనూష,కార్యక్రమ కోఆర్డినేటర్ సిహెచ్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి కి వైభవంగా ఆర్జిత సేవలు



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి గురువారంనాడు వివిధ ఆర్జిత సేవలు వైధికులు ఘనంగా నిర్వహించారు ప్రత్యేకించి స్వాతీ నక్షత్ర హెూమం మరియు స్వర్ణ సంపెంగ పుష్పాలతో అష్టోత్తర శతనామావళి అంతరాలయంలో స్వామికి స్వర్ణ పుష్పార్చన నిర్వహించగా నిత్య కళ్యాణం లక్ష్మీ నారాయణ వ్రతములు శాస్త్రోక్తంగా నిర్వహించగా స్వామి వారు స్వర్ణ నృసింహ కవచంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

## ఉత్తర నియోజకవర్గ పరిధిలో పలు జీవీఎంసీ ఫంక్షన్ హాల్ ల అద్దెలు తగించాలని వినతి



మాధవధార : ఉత్తర నియోజకవర్గ పరిధిలో అక్కయ్యపాలెం లో గల షాదీఖాన కల్యాణ మండపం, మాధవధార లో గల మాధవస్వామి కల్యాణ మండపాలు అద్దెలు ఇదివరకు 5వేలు, 9 వేలు ఉండగా ఇటీవలే వీటి అద్దెలను 25 వేలు పైబడి పెంచేయడంతో సాధారణ ప్రజానీకానికి అందుబాటులో లేకపోవడం లేదు ఈ నేపద్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో ఆప్రాంత కార్పొరేటర్ అభ్యర్థులు అయిన బాణాల శ్రీనివాస్, వావిలాపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ, పి. సునీత,లు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ని కలిసి అద్దెలు తగించాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల పలు వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం



గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గురువారం జరిగిన ఈ అగ్నిప్రమాదం లో ఆర్ ఎమ్ హెచ్ పి డిపార్ట్మెంట్ కన్వేయర్ బెల్ట్ అగ్నికి ఆహుతి అయ్యింది. దీంతో సుమారు పాతిక లక్షలు అస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ ప్రమాదాలకు కారణం యాజమాన్యం నిర్లక్ష్యం మేనని కార్మికులు ఆరోపిస్తున్నారు. రెండు కన్వేయర్ బెల్ట్ 150 మీటర్లు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపుచేశాయి. కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని మరో ఎనిమిది గంటలతో తెరిగి ప్రొడక్షన్ మొదలవుతుందని యాజమాన్యం తెలిపింది.

## పంచాంగం

మాసం : పుష్య; తిథి: అష్టమి ఉ.11.38; విశాఖ రా.7.55; వ.రా.11.38ల 1.07

శుక్రవారం 05-02-2021

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. C **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.

# ఆరోగ్య పరిరక్షణ తోనే క్యాన్సర్ కు దూరం

- అధిక ఒత్తిడికి గురి కావద్దు

- యువతీ, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను

కంచరపాలెం : వ్యాధులను, ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధులు పట్ల పూర్తి అవగాహన తోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను ఒక ప్రకటనలో తెలియజేశారు.

గురువారం ప్రపంచ కేన్సర్ డే సందర్భంగా బొగ్గు శ్రీను మాట్లాడుతూ ఎవరికైనా సరే క్యాన్సర్ సోకింది అంటే అందుకు కారణం వారి శరీర కణాలు శక్తిమంతంగా లేకపోవడమేనని ,కణాలు గట్టిగా ఉండాలంటే ముందు మన మైండ్సెట్ చక్కగా ఉండాలని ఆయన అన్నారు. మన ఆలోచనలు తీరును బట్టే మన శరీర కణాలు స్పందిస్తాయని, మనలో చెడు ఆలోచనలు, పగ, ప్రతీకారాలు, ద్వేషాలు వంటివి పెరిగితే ఆటోమేటిక్గా మన శరీరం మొత్తం చెడిపోతుందని, కణాలన్నీ ఆగ్రహావేశాలతో రగిలిపోతూ శరీరం పాడైపోతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు అని ఆమె తెలిపారు .అదే సమయంలో జాలి ,కనికరం, మానవత్వం, దయాగుణం , పంచేగుణం ,మెచ్చుకునే గుణం వంటివి మనలో పెరిగితే అప్పుడు మన మనస్సు ఎంతో ఆహ్లాదంగా మారుతుందని, తద్వారా మన ఆరోగ్యం మెరుగై, కణాలన్నీ ఉత్తేజంగా మారి క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా బలంగా తయారవుతాయని క్యాన్సర్ ట్రీట్మెంట్ ఫెసిలిటీస్ అఫ్ అమెరికా పరిశోధకులు చెబుతున్నారని బొగ్గు శ్రీను చెప్పారు. మానవునిలో ప్రతీకార జ్వాలలు, స్వార్థాలు పెరిగినప్పుడు మన శరీరానికి హాని చేసే కార్టీ స్టాల్,అడ్రినలిన్ రసాయనాలు ఎక్కువగా రిలీజ్ అవడం వలన మంచి కణాల సంఖ్య తగ్గిపోతుంది అని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, మనకు ఎవరైనా బాధ కలిగిస్తే వారిని పదే పదే తలుచుకుంటూ రగిలి పోవడం కంటే అలా జాలి తలస్తే , మనసులో ఉన్న ఒత్తిడి



మొత్తం దిగిపోయి శరీరంలో కణాలన్నీ ఆహ్లాదకరంగా మారి రోగాల్ని ఎదుర్కొనేందుకు శక్తివంతంగా మారుతాయని శాస్త్రవేత్తలు చూస్తున్నారని అయన చెప్పారు. వివిధ రకాలైన పొగాకు ధూమపానం వల్ల అనేక రకాల క్యాన్సర్ సంభవిస్తుంది మరియు ఈ క్యాన్సర్ సమస్యలు ముందుగానే గుర్తించబడతాయి, ముందుగా గుర్తించి వైద్యం చేయిస్తే చాల కాన్సర్ వ్యాధులు నయమవుతాయి కనుక రోగులు వారి పూర్తి జీవితాన్ని గడుపుతారు.

ప్రారంభ లక్షణాలు గొంతు, ప్రేగు మరియు మూత్రాశయ అలవాట్లలో మార్పు, అసాధారణ రక్తస్రావం లేదా రొమ్ములో లేదా ఇతర చోట్ల గట్టిపడటం లేదా మ్రింగుటలో అజీర్ణం లేదా ఇబ్బంది, మొటిమల్లో లేదా పుట్టుమచ్చలలో స్పష్టమైన మార్పు మరియు దగ్గు లేదా గొంతు నొప్పి. ఎక్కువ కాన్సర్ వ్యాధులు పొగాకు, సిగరెట్లు, చుట్ట, అడ్డ పొగ, నశ్యము, బీడీలు, గుట్కాలు, ఖైనీ, సారాయి వంటి వలన వస్తాయి అంతే కాకుండా మన సహనాన్ని పెంచుకోవాలని ,గతం గతమే దాన్ని మార్చలేము అనే ఆలోచనతో అలవరచుకోవడం ద్వారా క్యాన్సర్ లాంటి వ్యాధులను దూరం చేయగలమని అయన తెలిపారు. ట్రీట్మెంట్ కోసం లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి, విదేశాలకు వెళ్లి అత్యంత మెరుగైన ట్రీట్మెంట్ తీసుకున్నా చాలా మంది చనిపోతున్నారు అని అన్నారు. అలాంటి వ్యాధి సోకకుండా చేసుకుంటే ఎంతో మేలు. సహనంగా, సంతోషంగా, ప్రశాంతంగా, క్షమాగుణంతో మెలగడమే చక్కని పరిష్కారమని బొగ్గు శ్రీను తెలిపారు.

### గాజువాక బీజేపి నేత కే.ఎన్.ఆర్ కు

## శ్రీ శ్యామలానందనాద స్వామిజీ ఆహ్వానం



గాజువాక : విశాఖ జిల్లా వేపగుంట దరి పాత గోశాల , సింహాచలంలో శ్రీ శ్రీ శ్యామలానందనాధ స్వామీజీ వారిచే ఈ నెల 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ రాజమాతాంగీ ఏకాదశ నవరాత్రి మహోత్సవములు శ్రీ శ్యామలానందనాధ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగబోయే దశమహవిద్య చండీయాగ సహిత నక్షత్ర పూర్వక నవగ్రహ శాంతి హెూమములు, కుద్రహెూమం, సూర్యనమస్కారాలు,మహాపూర్ణాహుతి, శాంతికళ్యాణం కార్య క్రమంలో భాగస్వాములు కావాలని ఆహ్వానం పలుకుతూ, బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ డా.కరణం రెడ్డి. నరసింగరావు ఇంటికి గురువారం వచ్చి, ఆశీర్వదించి శ్రీ శ్యామలానందనాధ స్వామీజీ ఆహ్వాన కార్డు అందజేసారు. ఈ సందర్భంగా కే.ఎన్.అర్ మాట్లా డుతూ శ్రీ శ్యామలీనందనాధ స్వామీజీ వారు మా ఇంటికి వచ్చి ఆశీర్వదించినందుకు ధన్య వాదాలు పాదాభి వంద నాలు చేస్తున్నానని అన్నారు. లోక కళ్యాణార్ధం స్వామీజీ వారు తలపెట్టిన మహాచండీ యాగంలో భక్తులందరూ బారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ధర్మాన్ని పరిరక్షిం చడానికి, మన సంస్కృతి సాంప్రదా యాలను నేటి తరానికి తెలియ జేయడానికి కృషి చేస్తున్న స్వామీజీలందరికీ దన్యవాదాలని చెప్పారు. త్వరలో గాజువాకలో కూడా చండీయాగ హెూమం పూజలు స్వామీజీ చే నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటరామయ్య, బొండా.యల్లాజీ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పోలీసులు ముమ్మర తనిఖీలు

### ఎన్నికలకు భద్రతా ఏర్పాట్లు..







పాడేరు : విశాఖ ఏజెన్సీలో స్థానిక ఎన్నికలకు పోలీసులు ముమ్మర తనిఖీలు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏజెన్సీలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కావడంతో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిఘా నేత్రాలు లతో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

డ్రోన్ కెమెరా ల సహాయంతో పరిసర ప్రాంతాలను సుందరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగదు బదిలీ తరలింపు లపై నిఘా వేసి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తున్నారు. జి.మాడుగుల,నోర్మతి, పాడేరు హుకుం పేట పెదబయలు ముంచంగిపుట్టు తదితర ప్రాంతాలలో పోలీస్ అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు.

మన్యంలో ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహిం చడం లక్ష్యంగా ఎన్నికల అధికారులు పోలీసు అధికారులు సంయుక్తంగా పని చేస్తున్నారు.

## గ్రామాభివృద్ధికి నాయకులందరూ ఏకమయ్యారు

- వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా సువర్ణలత నామినేషన్
- వేములపూడి వైసీపీకి అనుకూల పవనాలు అంటూ నాయకులు ఆనందం



నామినేషన్ వేస్తున్న మాజీ జెడ్పిటిసి చదలవాడ సువర్ణలత

నర్సీపట్నం : గ్రామ అబి . వృద్ధికి మండలంలోని వేముల పూడి మేజర్ పంచా యతీలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఏకమయ్యారు. ఇప్పటివరకు ఎడమొహం పెడ మొహంగా ఉన్నారు. వారంతా చదలవాడ సువర్ణలత మాజీ జడ్పీటీసీ కి వైఎస్ఆర్సిపి నుండి సర్పంచ్ అభ్యర్థిగా నామి నేషన్ వేయిం చారు. దీంతో వైఎస్సార్సీపీ విజయం వేములపూడి మేజర్ పంచాయతీలో ఖాయమని కార్య కర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

### ఎల్‌డబ్ల్యూఈ డైరెక్టర్ యోగేష్ మోహన్ దీక్షిత్



పాడేరు : నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ కింద మంజూరు చేసినా రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని డబల్యూఈ డైరెక్టర్ యోగేష్ మోహన్ దీక్షిత్ అన్నారు. గురువారం ఢిల్లీ నుండి ఐటిడిఎ అధికారులతో రోడ్ల అంగన్వాడి భవన నిర్మాణాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు మంజూరు చేసినా రోడ్లు అంగన్వాడి భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ నిర్మాణపు పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి కె వి ఎస్ ఎన్ కుమార్ నీతి అయోగ్ కన్సల్టెంట్ హంసుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడకలో టీడీపికి షాక్

### మాజీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ వైసీపీలో చేరిక

#### సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కన్నబాబురాజు





అచ్యుతాపురం : సర్పంచ్ ఎన్నికల ముందు అధికార పార్టీ అయిన వైసిపిలోకి భారీ వలసలు ప్రారంభమైయ్యాయి. గురు వారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తి రాజు (కన్నబాబురాజు) సమ క్షములో టిడిపి మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మఅప్పారావు, మాజీ ఎంపిటీసీ మేరుగు నిర్మలచినరాజులు వైసిపిలో చేరారు.

ఉమ్మిడి అప్పారావు, మేరుగు చిన రాజులు తమ అనుచరులకు ఎమ్మెల్యే కన్నబాబురాజు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ), వైసిపి సర్పంచ్ అభ్యర్థి చేపల సుహాసిని తదితరులు ఉన్నారు.

### జివియంసి భీమిలి జోన్ 3వవార్డు లో

## వైసీపీ నాయకులు అధికారులు పర్యటన



భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోన్ 3వ వార్డు లో ఉన్న ఎగువ పేట మత్యకారుల నివాస ప్రాంతములో, జీవిఎంసి భీమిలి జోన్ జోనల్ కమిషనర్ గోవిందరావు వైసిపి అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖరావు అధికారులతో ప్రజా సమస్యలు తెలుసుకొని, మంత్రి అవంతి శ్రీనివాసరావు దృష్టిలోపెట్టి, త్వరలో పనులు చేపెడతామని తెలియజేశారు. ముఖ్యముగా, కాలువలు, రోడ్స్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్స్ నిర్మాణం, నేరెళ్ళవలస, ఎగువపేట జంక్షన్ వద్ద హైమాస్ట్ లైట్స్, జెడ్పీ గెస్ట్ హౌస్ వద్ద చెరువు ప్రాంతం అభివృద్ధి విషయమై మంత్రి అవంతి శ్రీనివాసరావు కి తెలియ జేస్తామని మైలపల్లి భారతి షణ్ముఖరావు తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో...

శానిటరీ సిబ్బంది, సచివా లయం సిబ్బంది, వాలంటీర్స్, స్థానిక మత్యకార నాయకులు అల్లిపల్లి నరసింగరావు, మైల పల్లి షణ్ముఖరావు, వాసుపల్లి కొండబాబు, అల్లిపల్లి అర్రెమ్మ, వాసుపల్లి ఎల్లాజీరావు (రంగ) ఆర్ ప్రభాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్, పోలింగ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ మౌర్య



గొలుగొండ : గొలుగొండ మండలంలో గొలుగొండ, జోగుంపేట, చీడిగుమ్మల గ్రామాల్లో గురువారం నామినేషన్, పోలింగ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను నర్సీపట్నం డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆథారిటీ, సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను చిత్తశుద్ధితో పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. 4వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. 5వ తేదీ నామినేషన్ల పరిశీలన, 6వ తేదీ నామినేషన్ పత్రాల అభ్యంతరాల/తిరస్కరణ పరిశీలన, 7వ తేదీ తుది నిర్ణయం, 8వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ సాయంత్రం 3గంటలతో ముగుస్తుందన్నారు. వెంటనే అదే రోజు ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థుల తుది జాబితా, గుర్తులను కేటాయించడం జరుగుతుందన్నారు. నామినేషన్ పత్రాల అభ్యంతరాలకు సంబంధించి అభ్యర్థులు సబ్ కలెక్టరుకు అప్పీలు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 13వ తేదీ శనివారం నర్సీపట్నం డివిజన్ పది మండలాల్లో గ్రామ పంచా యతీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. పోలింగ్ ఉదయం 6.30 నిమిషాల నుండి సాయంత్రం 3.30 ని.ల వరకూ జరుగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం 4గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

అదే విధంగా నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు చేయాలన్నా సబ్ కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్లు 7731803255, 8465013255 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

### తీరప్రాంత రక్షణకు కావాల్సిన విజ్ఞానాన్ని

## రాష్ట్రీయ రక్ష విశ్వవిద్యాలయం అందిస్తుంది





ఏయూ : తీర ప్రాంత రక్షణకు కావాల్సిన విజ్ఞానాన్ని రాష్ట్రీయ రక్ష విశ్వవిద్యాలయం అందిస్తున్నదని ఆ విశ్వ విద్యాలయం వైస్ చాన్స్ లర్ బిమల్ ఎన్ పటేల్ అన్నారు. విశాఖలోని ఆంధ్రా విశ్వ విద్యాలయం న్యాయ కళాశాలలో కెపాసిటీ బిల్డింగ్ అనే అంశంపై అవగాహన సదస్సును ఆయన ఆన్ లైన్ లో ప్రసంగించి, ప్రారంభించారు. తమ విశ్వవిద్యాలయం పార్లమెంట్ ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిందని,దేశ రక్షణకు కావాల్సిన కోర్సులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. తమకు ఏయూ తోడ్పాటు నివ్వటం ఆందంగా ఉందని,భవిష్యత్తులో ఆంధ్రావిశ్వవిద్యాలయంతో కలిసి పని చేస్తామని బిమల్ ఎన్ పటేల్ అన్నారు. దేశ రక్షణకు మేరిటైమ్, కోస్టల్,ఎయిర్,స్పేస్ సెక్యూరిటీ కోసం కోర్సులు రూపొందించి నిర్వహించడం అభినందనీయమని ఏయూ లా కాలేజ్ డీన్ దాసరి సూర్య ప్రకాషరావు అన్నారు. టెక్నాలిజీని అందుపుచ్చికొని మత్స్యకార యువత అభివృద్ధి చెందాలని పిషింగ్ కమ్యూనిటి ఆర్గనైజేషన్స్ నెట్ వర్క్ డైరెక్టర్ కొల్లు శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ లా కాలేజ్ అధ్యాపకరాలు సీతామాణిక్యం,కాకినాడ రాజీవ్ గాంధీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ పివి త్రీనాద్,పిష్ ఖాన్ డైరెక్టర్ కొల్లు శ్రీనివాసరావు,నాగలత,అర్జిల్లి దాసు,గోస్వామి తదితరలు పాల్గొన్నారు.

## చివరి రోజు ఊపందుకున్న నామినేషన్లు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో చివరి రోజు గురువారం నామినేషన్ పర్వం ఊపందుకుంది. నామినేషన్ దాఖలు చేయడానికి చివరి రోజు కావడంతో నామినేషన్ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ మద్దతు దారులు అనుచరులతో నామినేషన్ వేయటానికి ఊరేగింపుగా తరలి రావడానికి నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. అన్ని గ్రామాల్లోను వైసిపి, టీడీపీ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దిపాలెం టీడీపీ సర్పంచ్ అభ్యర్థి పైల సత్యవతి నామినేషన్ వేశారు.

# బ్యాంకులను ప్రైవేటీకరణ చేయొద్దు



అనంతగిరి : కేంద్రప్రభుత్వం ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశంలో రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చెయ్యాలని నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని కాశీపట్నం ఎస్‌బిఐ బ్యాంకు సిబ్బంది గురువారం మధ్యాహ్నం ఆందోళన చేపట్టారు. బ్యాంకులు ప్రైవేటీకరణ ను నిలిపివేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్, బ్యాంకు లోకల్ సెక్రటరీ రమణ మూర్తి, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్,క్యాషియర్ సంతోష్, పైడిరాజు సిబ్బంది గురు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెద్దాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పీవో, ఏపీవో ల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు హెచ్. అరుణ్ కుమార్, ఐఎఎస్.

## సోనీ నుంచి నూతన ఉత్పాదనలు

విశాఖపట్నం: సోనీ ఇండియా తాజాగా ఈ-మౌంట్ లెన్స్ 16-35 ఎంఎంతో పాటు వచ్చే ఫుల్ ఫ్రేమ్ ప్రొఫెషనల్ కెమెరా అయిన ఎస్‌ఎక్స్ కెమెరాని ప్రవేశపెట్టింది. ఇది సోనీ యొక్క సినిమా లైనుకు తాజా ఎడిషన్ కాగా, ఇది ఇమేజింగ్ టెక్నాలజీలో సంస్థ యొక్క నైపుణ్యాన్ని విస్తృత శ్రేణి చిత్ర నిర్మాతలు, కంటెంట్ సృష్టికర్తలకు అందిస్తుంది.

# రైతుల పోరాట సంఘీభావ నిధి వసూళ్ళు




పెద్దాపురం : డిల్లీలో పోరాడుతున్న రైతులకు సంఘీ బావంగా పెద్దాపురం పట్టణంలో సిఐటియు - రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతు పోరాట సంఘీభావ నిధిని వసూళ్లు చేశారు. మున్సిపల్ సెంటర్ నుండి ప్రారంభం అయ్యి మెయిన్ రోడ్ మీదుగా వెంకటేశ్వర స్వామి గుడి వరకూ సంఘీబావ నిధిని వసూళ్ళు చేశారు. మ్నెయిన్ రోడ్ లో ప్రజానీకం, వ్యాపారులు, సంఘీబావం తెలుపుతూ తమ ఆర్థిక సహకారాన్ని అందించారు. సంఘీభావ నిధి మొత్తం 14,807 రూపాయలు వసూళ్ళు అయ్యింది. జిల్లా కమిటీ ద్వారా డిల్లీ ఉద్యమ కేంద్రానికి సంఘీబావ నిదిని పంపుతామని తెలిపారు. ఈ

కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, డి.క్రాంతి కుమార్, మాగాపు నాగు, రైతు సంఘం నాయకులు గెడ్డం రాము, ఎన్.సూరిబాబు, ఎస్.శ్రీనివాస్, ఐద్వా నాయకులు కె.అరుణ, ప్రజానాట్యమండలి నాయకులు కేదారి నాగు, డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, డి.సత్యనారాయణ, అఖిల, ఎమ్.రాంబాబు, తాతారావు, రొంగల రవీంద్ర, సరెళ్ళ ప్రవీణ్, కె.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

## - వామపక్ష పార్టీల నిరసన



గాజువాక : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెక్టు రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం కలిగించిందని, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. సీపీఐ, సీపీ ఏం పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ గాజువాక సినిమాహాల్ కూడలిలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. తొలుత వామపక్ష పార్టీల నాయకులు పాతగాజువాక కోడలి నుంచి సినిమాహాల్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల శ్రేణులు నినాదాలు చేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సోమవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెక్టు రాష్ట్ర ప్రజానీకానికి తీవ్ర నిరాశను కలిగించిందన్నారు.

ఈ బడ్జెక్టు పేదలకు అనుకూలంగా లేదని, బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాసే విదంగా ఉందని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ జే స్టాలిన్, నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, టి సాంబమూర్తి, పి దుర్గారావు, జి ఆనంద్, అప్పటి విష్ణుమూర్తి, పోలారావు, సీపీఎం నాయకులు జి సుబ్బారావు, రాంబాబు, రాజేంద్రప్రసాద్,కిరీటం, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సక్రమంగా వుండేటట్లు చూసుకోవలసిన బాధ్యత ఆర్‌ఒలు, ఎఆర్‌ఒలదే



పాడేరు : ఈ నెల 17న జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సక్రమంగా వుండేటట్లు చూసుకోవలసిన బాధ్యత ఆర్ ఒలు, ఎఆర్ ఒల దే నని పాడేరు ఆర్ డిఒ కె.లక్ష్మీ శివ జ్యోతి తెలిపారు. గురువారం జి.మాడుగుల మండలంలోని నామినేషన్ల కేంద్రాన్ని, సులబామ్ గ్రామ పంచాయతీలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 కిలోమీటర్ల దూరములో బారికేట్లు నిర్మించాలని ఓటర్లకు మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయాలని విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ చిరంజీవి పడాల్, ఎంపిడిఓ కె.వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# జివియంసి ఎన్నికలలో మేయర్ పీఠం మాదే

## విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



భీమునిపట్నం : జీ వి ఎంసి భీమిలి జోన్ ఒకటవ వార్డ్ లో వున్న రాములమ్మ థియేటర్ సమీపంలో ఒకటవ వార్డు అధ్యక్షుడు గరే సదానందం, ఒకటో వార్డు కార్పొరేట్ అభ్యర్థి పిట్టా శ్రీదేవి సురేష్, ఆధ్వర్యంలో నూతన టీడీపీ పార్టీ కార్యాలయం ను విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ లు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశం లో వెలగపూడి రామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ పార్టీ నాయకులు మీద వైకాపా దౌర్జన్యం చేస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేసారు. ఎం ఎల్ ఏ లకు నిధులు లేక పోయినా పంచాయతీ లలో పర్యటిస్తున్న మంత్రి అవంతీ తమ పార్టీ వాళ్ళని గెలిపిస్తే ఎం ఎల్ ఏ నిధులతో పంచాయతి లను అబివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అత్యధిక సీట్లు సాధిస్తుందనే ఉద్దేశ్యం తో అచ్చన్నాయుడు ని అరెస్ట్ చేసారనీ చెప్పారు. టీడీపీ చేసిన అభివృద్ధి , వైకాపా అరాచకాలు ప్రజలదృష్టికి తీసుకుని వెళ్ళాలనీ కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను దక్కించుకోవడం కోసం జివిఎంసి ఎదురుగా పార్టీలకతీతంగా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.అందరూ ధర్నా లో పాల్గోవాలనీ తెలిపారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రతీ ఒక్క రికీ న్యాయం చేసిందనీ వైకాపా ప్రభుత్వం లా అడ్డకోలుగా ఎప్పుడూ పనిచేయలేదనీ చెప్పారు. ప్రజావిధానాలపై టీడీపీ ప్రభుత్వం ఎప్పుడూ మందుంటుందనీ తెలిపారు. అధికారం ఎవరికీ సొత్తు కాదనీ ఉన్నప్పుడు మంచిపాలన చేయాలనీ, పదవిని మన సొంతంగా ఉపయోగించుకోకూడదనీ అన్నారు. రానున్న జివి ఎం సి ఎన్నికలలో మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని అన్నారు .ప్రతీ నాయుకుడు కార్యకర్త లు కష్ట పడి పనిచేసి కార్పొరేట్ అభ్యర్థులను గెలిపించు కోవాల నీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పాసర్ల.ప్రసాద్ , జిల్లా అధ్యక్షురాలు అనంతలక్ష్మి,, ఒకటో వార్డు కార్పొరేట్ అభ్యర్థి పిట్టా శ్రీదేవి,రెండో వార్డు కార్పొరేటర్ అభ్యర్థి గాడు చిన్ని కుమారి లక్ష్మి రెండో వార్డు అధ్యక్షుడు బడిగంట నీలకంఠం, తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు తమ్మిన.సూరిబాబు, పిట్టా. సురేష్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటానూకరాజు, జిల్లా మాజీ అధ్యక్షురాలు కురిమిన లీలావతి, చిలకా నర్సింగరావు,రవ్వ వెంకట రావు, ప్రచార కమిటీ అధ్యక్షుడుపిల్లా రాజేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థుల గెలుపే ధ్యేయం

## అయ్యరక కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కర్రి కనకమహాలక్ష్మి దంపతులు





నర్సీపట్నం : వైసీపీ తరపున సర్పంచ్ నామినేషన్ లో జోరుగా పాల్గొంటున్నారు అయ్యరక శకార్పొరేషన్ డైరెక్టర్ కర్రి కనకమహాలక్ష్మి. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు తో కర్రి రామ్ గోపాల్, వైఎస్ఆర్సిపి రూరల్ అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో...గబ్బాడ గ్రామ పంచాయతీ నామినేషన్ ప్రక్రియలో మాకిరెడ్డి వెంకట నాగలక్ష్మి చేత పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ సమర్పిస్తున్న సందర్భంగా వారు విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ ... ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆశించిన మేరకు నర్సీపట్నం నియోజకవర్గంలో వందకు పైగా స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు.ఎన్నికలు పూర్తయ్యేవరకు అభ్యర్థులకు తోడుగా ఉంటామని అయ్యరక శకార్పొరేషన్ డైరెక్టర్ కర్రి కనక మహాలక్ష్మి దంపతులు రామ్ గోపాల్ తెలిపారు.

# ఉటగెడ్డ జంక్షన్ వద్ద వ్యక్తి అనుమానస్పద మృతి

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



పరవాడ : మండలంలోని ఉటగెడ్డ జంక్షన్ వద్ద గల బస్ షెల్ట్ ర్ లో ఒకవ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారము చోటుచేసుకుంది. దీనికి సంబందించి పరవాడ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము అనకాపల్లి మండలము శారదానగర్ కు చెందిన సంతోష్ కుమార్ ( 35) మృతునికి బార్య బాగ్యలక్ష్మి మరియు ఇద్దరు కుమారులు కలరు. సంతోష్ కుమార్ పోటో గ్రాపర్ గా విదులు నిర్వహిస్తూ జీవనంసాగిస్తున్నారు. బుధవారము ఉదయం పది గంటలుకు బయటికి వెళ్ళిన సంతోష్ కుమార్ అర్ధరాత్రి అయిన ఇంటికి రాలేదు.

భార్య బాగ్యలక్ష్మి వెతికినా పలితము లేకపోయింది. గురువారము ఉదయం పరవాడ పోలీసులుకు 100 సమాచారముతో పరవాడ పోలీసులు ఉదయిం 8 గంటలుకు స్దానిక సిఐ ఉమా మహేశ్వరరావు,ఎస్ ఐ రమేష్ సంఘటనా స్దలానికి వెళ్ళి మృతిదేహన్ని పరిశీలించారు.

మృతినికి గల కారణాలుపై అరా తీసారు. మృతుని జేబులోని గల సెల్ పోన్ అదారంగా బందువులుకు సమాచారము ఇచ్చారు. మృతుని తమ్ముడు గొంప అప్పన్న ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసారు.మృతిదేహన్ని విశాఖపట్నంలో గల కెజిహెచ్ అస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తము తరిలించారు. దీనిపై పరవాడ పోలిసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచెస్తున్నారు.

# ఘనంగా హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ చందనోత్సవ వేడుకలు ...

కంచరపాలెం : జీవీఎంసీ 53 వ వార్డు పరిధి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ -ఈ -అల్ ఖాదిర్ ఆధ్వర్యంలో హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ చందనోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చందనోత్సవ వేడుకలను పురష్కరించుకొని ముస్లిం సోదరులు వేకువ జామున ప్రత్యేక నమాజులు ఆచరించారు. అనంతరం నాతే కలములు ఆలాపిస్తూ చాదర్ (పవిత్ర వస్త్రం) తో చందనోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మస్జీద్ ప్రాంగణంలో ఫతేహా నిర్వహించి దావత్ ఏర్పాటు చేశారు. ఈనెల 19న రాజస్థాన్ హజ్మీర్ షరిఫ్ వద్ద హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ మజార్ షరిఫ్ లో చాదర్ (పవిత్ర వస్త్రం) సమరిపిస్తామని ఉర్స్ నిర్వహకులు తెలిపారు. కార్యక్రమాన్ని మస్జిద్ కమిటీ అద్యక్షులు మున్న, ఉపాధ్యక్షులు మహమ్మద్ సర్వర్ పర్యవేక్షించారు.



# నామినేషన్, పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ

## డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆథారిటీ అధికారిణి, సబ్ కలెక్టర్ ఎన్.మౌర్య



నర్సీపట్నం : గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా నర్సీపట్నం డివిజన్ పరిధిలో గల గొలుగొండ మండలంలో గొలుగొండ, జోగుంపేట, చీడిగుమ్మల, నర్సీపట్నం మండలంలో గబ్బాడ, వేములపూడి ఒకటి, రెండు , రోలుగుంట మండలంలో రోలుగుంట గ్రామ పంచాయతీల్లో నామినేషన్ , పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. రోలుగుంట లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సబ్ కలెక్టర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను జారీ చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను చిత్తశుద్ధితో పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై పూర్తి అవగాహన తో ఉండాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ గబ్బాడ వద్ద ఏర్పాటు చెక్ పోస్టును తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టరు మాట్లాడుతూ 4వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగిసిందన్నారు. 5వ తేదీ నామినేషన్ల పరి శీలన (స్క్రూటినీ), 6వ తేదీ నామినేషన్ పత్రాల అభ్యంత రాల/ తిరస్కరణ పరిశీలన(అబ్జెక్షన్స్), 7 వ తేదీ తుది నిర్ణయం (డిస్పోసల్ అప్పీల్స్). 8 వ తేదీ నామినేషన్ల ఉప సంహరణ (విత్ డ్రాయల్స్) సాయంత్రం 3గం. లతో ముగుస్తాయన్నారు.వెంటనే అదే రోజు ఎన్నికల బరి లో నిలబడే అభ్యర్థుల తుది జాబితా మరియూ గుర్తులను కేటాయించడం జరుగుతుందన్నారు. నామినేషన్ పత్రాల అభ్యంతరాలకు సంబంధించి అభ్యర్థులు సబ్ కలెక్టరు కు అప్పీలు చేసుకోవచ్చన్నారు. 13 వ తేదీ శనివారం నర్సీపట్నం డివిజన్ పది మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. పోలింగ్ ఉదయం 6.30 నిమిషాల నుండి సాయంత్రం 3.30 ని.ల వరకూ జరుగుతుందన్నారు. అదేరోజు సాయంత్రం 4 గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. అదే విధంగా నామినేషన్ వేసిన అభ్యర్దులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు చేయాలన్నా సబ్ కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్లు.. 7731803255, 8465013255 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసుకోవాలన్నారు. పర్యటనలో సంబంధిత మండల ఎంపీడీవో లు, తాసిల్దార్ లు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏసీబి కి చిక్కిన

# ఏపీఇపిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్



భీమునిపట్నం : అపార్ట్ మెంట్ లో విద్యుత్ కనెక్షన్లు మంజూరు కోసం బాధితుని వద్ద లంచం తీసుకుంటూ చిట్టివలస ఎఇ అడ్డంగా దొరికిపోయిన ట్లు ఎసిబి డిఎస్పీ కె.రంగరాజు చెప్పారు.

ఆయన ఇచ్చిన వివరాలు ప్రకారం చిట్టివలస సెక్షన్ ఎపిఇపిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్.వి రమణ ఒక అపార్ట్ మెంట్ లో విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయడానికి బాధితుని రూ. 70,000 డిమాండ్ చేసారు. కాగా గురువారం సాయంత్రం బాధితుడికి రూ. 70,000 ఇస్తుండగా తను,

సిఐ గఫూర్ తో కలిసి నిందుతుడిని పట్టు కున్నట్లు ఎసిబి డిఎస్పీ రంగరాజు తెలిపారు. నిందుతుడిని ఎసిబి స్పెషల్ కోర్టు లో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

# 70 సంవత్సరాలలో దళితుల ప్రస్తావనే లేని తొలి కేంద్ర బడ్జెట్



- అసమానతలు మరింత పెంచే బడ్జెట్
- దళిత, గిరిజనులకు 11.6 లక్షల కోట్లు కేటాయించండి.

విశాఖపట్నం : డా.బి.ఆర్. అంబేడ్కర్ రాజకీయ చైతన్య వేదిక మరియు దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో విశాఖపట్నం వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్ లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కేంద్ర బడ్జెట్ 2021 లో దళితుల కేటాయింపు పై జరిగిన ప్రెస్ మీట్ జరిగింది.

ఈ ప్రెస్ మీట్ లో ఈ క్రింది డిమాండ్స్ చేయటం జరిగింది.

1. 130 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 34.8 లక్షల కోట్ల బడ్జెట్ లో దళిత, గిరిజనుల ప్రస్తావనే లేదు. 30 కోట్లమంది ఉన్న దళిత, గిరిజనులకు 11.6 లక్షల కోట్లు కేటాయించాలి. 2. నేషనల్ షెడ్యూల్ కాస్ట్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కి గత 2 సంవత్సరాలు గా నిధులు కేటాయించలేదు.వెంటనే %చీూఖీణజ% కి నిధులు కేటాయించాలి.

3. మౌలిక రంగాలైన చమురు, బొగ్గు, రైల్వేలు, బ్యాంక్ లలో వాటా, ఎల్.ఐ. సి లో షేర్ల విక్రయం తదితర నిర్ణయాలు దళిత, గిరిజన యువతకి తీవ్ర నిరాశ కల్గించే అంశం. పబ్లిక్ రంగం కుచించుకుపోయిన ప్రస్తుత తరుణంలో అంతంతమాత్రంగానే ఉపాధి అవకాశాలు దొరుకుతున్న పబ్లిక్ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ఇలాంటి చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి.

ఈ కార్యక్రమంలో....

శ్రీ బొడ్డు కళ్యాణ రావు, డా. బి.ఆర్. అంబేడ్కర్ రాజకీయ చైతన్య వేదిక, జె.వి. ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు, డి.హెచ్.పి.ఎస్. బోడపాటి అప్పారావు, జి. రాంబాబు, మండే సత్య నారాయణ (డి.హెచ్.పి.ఎస్), బి. మోహన బాబు (ఏ.యు) చింతాడ సూర్యం(దళిత బహుజన సేన), కె.రాముడప్పుడు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్‌లో పాల్గొన్న

# టీడీపీ ఎమ్మెల్సీ జగదీష్



టీడీపీ అభ్యర్థుల నామినేషన్‌లో పాల్గన్న ఎమ్మెల్సీ జగదీష్, చింతకాయల విజయ్

గొలుగొండ : గొలుగొండ మండలం చీడిగుమ్మల, ఎర్రవరం, పాకలపాడు పంచాయతీల తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమాలకు టీడీపీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ హాజరై అభ్యర్థులను దగ్గరుండి నామినేషన్లు వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలన్నారు. వైసిపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పల నాయడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భముగా

# సీతమ్మధారలోని లయన్స్ క్యాన్సర్ హాస్పిటల్ ఉచిత స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహణ



విశాఖపట్నం : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు ప్రారంభ దశలో క్యాన్సర్ను గుర్తించడానికి నేడు సీతమ్మధరలోని లయన్స్ క్యాన్సర్ హాస్పిటల్ ఉచిత స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించినట్లు లయన్స్ క్యాన్సర్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వి.ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఈ క్యాంప్ సదుపాయాలను దాదాపు 100 మంది ఉపయోగించుకున్నారని ఆయన చెప్పారు. ప్రారంభ దశలో క్యాన్సర్ కనుగొనబడినందున, బాధితుల దీర్ఘకాలికతను పెంచడానికి దీనిని నయం చేయవచ్చు. అనేక రకాల క్యాన్సర్లు చికిత్స మరియు నయం చేయగలవి. వివిధ రకాలైన పొగాకు ధూమపానం వల్ల అనేక రకాల క్యాన్సర్ సంభవిస్తుంది మరియు ఈ క్యాన్సర్ సమస్యలు ముందుగానే గుర్తించబడతాయి, ముందుగా గుర్తించి వైద్యం చేయిస్తే చాల కాన్సర్ వ్యాధులు నయమవుతాయి కనుక రోగులు వారి పూర్తి జీవితాన్ని గడుపుతారు.

ప్రారంభ లక్షణాలు గొంతు, ప్రేగు మరియు మూత్రాశయ అలవాట్లలో మార్పు, అసాధారణ రక్తస్రావం లేదా రొమ్ములో లేదా ఇతర చోట్ల గట్టిపడటం లేదా మ్రింగుటలో అజీర్ణం లేదా ఇబ్బంది, మొటిమల్లో లేదా పుట్టుమచ్చలలో స్పష్టమైన మార్పు మరియు దగ్గు లేదా గొంతు నొప్పి. ఎక్కువ కాన్సర్ వ్యాధులు పొగాకు, సిగరెట్లు, చుట్ట, అడ్డ పొగ, నశ్యము, బీడీలు, గుట్కాలు, ఖైనీ, సారాయి వంటి వలన వస్తాయి. ఈ శిబిరాన్ని వైస్ జిల్లా గవర్నర్ లయన్ ఎం. ఉషా రాజు ప్రారంభించారు. డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి (మెడికల్ డైరెక్టర్ మరియు సర్జన్), డాక్టర్ ఎం. నవ్య (రేడియేషన్ అండ్ మెడికల్), డాక్టర్ కె. కోదండ రావు (సర్జన్),

డాక్టర్ జె. రమేష్ (ఇఎన్టి), డాక్టర్ ఎల్. కళ్యాణ్ ప్రసాద్, డాక్టర్ వై అనిల్ ప్రకాష్ (డెంటల్ కమ్ పాలియేటివ్) రోగులను పరీక్షించారు. నార్త్ ఈస్ట్ యొక్క లయన్స్ క్లబ్ ఉచిత ఔషధాలను అందించింది. చాలా మంది లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది చాలా చురుకుగా ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

### పంచాయితీ బరిలో

# అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

*-27 సర్పంచ్ అభ్యర్థులకు 64 మంది పోటి*

*-258 మంది వార్డు మెంబర్లకు 507 మంది అభ్యర్థులు పోటీ*

దేవరాపల్లి : మండలంలోని 27 పంచాయతీలకు గాను తొమ్మిదో తేదీన జరగనున్న పంచాయితీ ఎన్నికలకు 64 మంది బరిలో ఉన్నారని మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి అన్నారు. గురువారం నామినేషన్ల గడువు ముగిసిన అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో 258 వార్డు మెంబర్లు గాను 507 మంది వార్డు మెంబర్లు పోటీలో నిలిచారని అన్నారు. మేజర్ పంచాయతీ దేవరాపల్లి సర్పంచ్ అభ్యర్థికి ఒక నామినేషన్ దాఖలు చేశారన్నారు.మిగిలిన 26 పంచాయతీలో పోటీ నెలకొందని తెలిపారు. కొత్తూరు ముత్యాలమ్మపాలెం, నాగయ్య పేట, పెదనందిపల్లి, వాలాబు, వాకపల్లి, తెనుగుపూడి, వేచలం,పంచాయితీల్లో సర్పంచ్ కోసం త్రిముఖ పోటీ నెలకొందని, అలాగే ఎన్. గజపతినగరంలో సర్పంచ్ కోసం నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు అని తెలిపారు.

సర్పంచ్, వార్డు మెంబర్లకు గుర్తులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. 9తేదీ మంగళవారం జరగనున్న పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ సిద్ధంగా ఉన్నాయన్నారు.

# గిరిజన బాలుడిని వైద్యమందించిన శివప్రసాద్



ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతున్న శివప్రసాద్

కొయ్యూరు : గొలుగొండ మండలం జోగంపేట పంచాయతీ పొగచెట్లపాలెం గ్రామంలోని నిరుపేద గిరిజన యువకుడు పవన్‌కుమార్ జిబి సిండ్రోమ్ అనే వ్యాధితో బాధపడుతున్నాడని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో అంబులెన్స్ కూడా ఏర్పాటు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారన్న విషయాన్ని నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఫౌండర్ శివప్రసాద్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి విశాఖపట్నం షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి విచ్చేసి హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి హాస్పిటల్ బిల్ కొంతవరకు చెల్లించారు. అలాగే ఆయన నిధులతో అంబులెన్స్ కూడా ఏర్పాటు చేసి దగ్గరుండి కేజీహెచ్ హాస్పిటల్ తరలించి కేజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ మైథిలితో మాట్లాడి వెంటిలేటర్ సదుపాయం కల్పించి, కేజీహెచ్ హాస్పిటల్‌లో ఇఎండి వార్డులో చేర్పించారు. డ్యూటీ డాక్టర్లతో మాట్లాడి పవన్‌కుమార్‌తో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. అడగకుండానే ఇంతటి సహాయం శివప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# దేవరాపల్లి లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

దేవరాపల్లి : మండలంలోని అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో గా గుర్తించిన 7 గ్రామాలలో చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఇలియస్ మహమ్మద్ ఆధ్వర్యంలో దేవరాపల్లి ఎస్ఐ పి. సింహాచలం గురువారం సాయంత్రం ముషిడిపల్లి, ఏ.కోత్తపల్లి, తెనుగుపూడి గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి అనంతరం సిఐ మాట్లాడుతూ, స్థానిక పంచాయతీ ఎలక్షన్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న చట్టపరమైన కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు.

# అయోధ్య ఆలయ నిర్మాణానికి డా. ముత్తా లక్ష విరాళం

కాకినాడ : అయోధ్యలో నిర్మితమౌతున్న రామమందిరానికి రోటరీ గోల్డెన్‌జూబ్లీ క్లబ్ పూర్వాధ్యక్షులు డా. ముత్తానవీన్ లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించి దానికి సంబంధించిన చెక్కును విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాఘవులుకు అందజేసారు. ఈ సందర్భంగా డా. ముత్తానవీన్ మాట్లాడుతూ మానవులు ఆచరించాల్సిన ధర్మాలు, జీవన విధానాలు అంతా రామాయణంలో ప్రస్తావించబడిందని రామాయణం పఠిస్తే అనేక విషయాలు అవగాహన అవ్వడమేకాక రామునిలో ఉన్న అనేక అద్భుతమైన ఆదర్శ అంశాలు మనకి తెలుస్తుందన్నారు. కుల, మత, జాతి వర్గ బేధంలేకుండా రాముడిని అందరూ ఆరాధిస్తారని చెప్పారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరగడం హిందువులుగా అందరూ గర్వించవల్సిన విషయమని చెప్పారు. యావత్ ప్రపంచానికి ఆదర్శ పురుషుడుగాను రాముడిని ప్రస్తావిస్తారని అటువంటి మహోన్న దైవాంశ సంభూతుడైన రాముడు మందిర నిర్మాణం త్వరలో పూర్తవ్వాలన్న ఆకాంక్షను వ్యక్తంచేసారు. విశ్వహిందూపరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శిరాఘవులు మాట్లాడుతూ దేశంలో 15కోట్ల కుటుంబాలను 75 కోట్ల జనాభాని 4.5 లక్షల గ్రామాలలో పర్యటించి నిధులు సేకరించడం జరుగుతుందన్నారు. అయోధ్య ఆలయనిర్మాణంలో ప్రతీఒక్కరు భాగస్వాములు అవ్వాలన్న ఆశయంతో విరాళాలు సేకరిస్తున్నామని చెప్పారు. డా.ముత్తా నవీన్ విరాళాన్ని అందించడంపట్ల రాఘవులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ర్యాలీ రాంబాబు, రోటరీ గోల్డెన్‌జూబ్లీ అధ్యక్షులు చోడిశెట్టి పద్దరాజు, సంజయ్‌గుప్త, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కుమార్‌రాజ, పైండారామకృష్ణ, న్యాయవాది హనుమంతరావు, ఆర్.ఎస్.ఎస్. నగర కార్యనిర్వాహణ కార్యదర్శి రాజా రామచంద్ర, రావి విశ్వనాథమ్, అప్పాజి, ఎస్.ఎస్.ఎస్. రామకృష్ణ పాల్గొన్నారు.

# విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించిన మంత్రి వెల్లంపల్లి




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. గురువారం మధ్యాహ్నం విశాఖకు వచ్చి చినముషిడివాడలోని పీఠానికి విచ్చేసారు. పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తర పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామిల ఆశీస్సులు అందుకున్నారు. ముందుగా పీఠప్రాంగణంలో గల సకల దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రైతుల వల్లే దేశాభివృద్ధి

## 'చౌరీ చౌరా' శతాబ్ది కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని



దిల్లీ: దేశ స్వాతంత్ర్య సమరంలో కీలకమైన 'చౌరీ చౌరా' ఘటన జరిగి వచ్చే ఏడాదికి వందేళ్లు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నేటి నుంచి ఏడాది పాటు కార్యక్రమాలు చేపట్టనుంది. యూపీలోని గోరఖ్‌పుర్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "చౌరీ చౌరా' ఘటన అంటే పోలీస్‌స్టేషన్‌కు నిప్పు పెట్టడం మాత్రమే కాదు. దీంట్లో పెద్ద సందేశం ఇమిడి ఉంది. ప్రజల గుండెల్లో అగ్నిజ్వాలకు నిదర్శనం ఆ ఘటన. అయితే, దురదృష్టవశాత్తూ దీని గురించి ఎక్కడా పెద్దగా మాట్లాడరు. చరిత్ర పుటల్లోనూ దీనికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. కానీ, ఈ మట్టిలో కలిసిపోయిన 'చౌరీ చౌరా' ఉద్యమకారుల రక్తం.. మనలో ఎప్పటికీ స్ఫూర్తి రగిలిస్తూనే ఉంటుంది' అని మోదీ చెప్పుకొచ్చారు.

### రైతుల స్వావలంబనే ధ్యేయం..

దేశ అభివృద్ధికి రైతులే కారణమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. 'చౌరీ చౌరా' పోరాటంలోనూ అన్నదాతలు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రైతుల స్వావలంబనే తమ ప్రభుత్వ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు గత ఆరేళ్లుగా పలు చర్యలు చేపట్టామని తెలిపారు.

# ఉత్తర వైకాపా ముఖ్య నాయకులతో విజయసాయి రెడ్డి సమీక్ష



మద్దిలపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల కార్పొరేటర్ అభ్యర్థులు, నాయకులతో విశాఖ నగర పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డి , రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు , నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాబోవు జీవీఎంసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతీ ఒక్కరూ పనిచేసి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మేయర్ పదవిని బహుమతిగా ఇవ్వాలని కోరారు.

### డాక్టర్ ధనలక్ష్మి ఆరోగ్యంపై మంత్రి ఆరా..

విజయవాడ: తీవ్ర అనారోగ్యానికి గురై చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒంగోలు రిమ్స్ డెంటల్ డాక్టర్ ధనలక్ష్మి ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆమెను మెరుగైన వైద్యం కోసం మద్రాస్ అపోలో ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు.

కొద్దిరోజుల్లోనే డాక్టర్ ధనలక్ష్మి సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని మంత్రి ఆళ్ల నాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు. ఆమె ఆరోగ్య పర్యవేక్షణకు ఒంగోలు నుండి ప్రత్యేకంగా మత్తు వైద్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్‌ను అందుబాటులో ఉంచారు.






## అర్హత గల ప్రతీ ఒక్కరికీ సొంతిల్లు కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

### - ఉత్తర సమన్వయ కర్త కె.కె.రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం 24,25,26 వార్డులకు సంబంధించిన టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ చేసే కార్యక్రమం గురువారం రేసపువానిపాలెం కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా అర్హులకు టిడ్కో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అర్హత గల ప్రతీ పేదవానికి సొంతిల్లు కల్పించాలనే సదుద్దేశంతో నవరత్నాలు -పేదలందరికి ఇళ్ళు అనే కార్యక్రమం చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సీ డి ఓ పద్మావతి, మాజీ కార్పొరేటర్ జి.వి రమణి, 24వార్డు అభ్యర్థి సాడి పద్మారెడ్డి,25వార్డు అభ్యర్థి సారిపిల్లి గోవింద్,26వార్డు అభ్యర్థి పీలా వెంకట లక్ష్మీ,బోగవల్లి గోవింద్,బి.రామిరెడ్డి,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## క్షిపణులు, యుద్ధ నౌకలు అమ్మేందుకు సిద్ధం

### : రాజ్‌నాథ్ సింగ్

బెంగళూరు : కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్వహించిన ఇండియన్ ఓషియన్స్ రిజీయన్(ఐఓఆర్) డిఫెన్స్ మినిస్టర్ల సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారతదేశం అతిపెద్ద దేశమని, ఐఓఆర్ రిజీయన్‌లో భారత్ 7,500 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని కలిగి ఉందని తెలిపారు.

శాంతియుత వాతావరణం కోసం ఐఓఆర్ దేశాలన్ని కలిసికట్టుగా చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. భద్రత, వాణిజ్యం, కనెక్టివిటీ, ఉగ్రవాదంపై దృష్టి పెట్టాలన్నారు.

ఐఓఆర్ దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. క్షిపణులు, హెలికాప్టర్లు, మల్టీ పర్పస్ లైట్ ట్రాన్స్‌పోర్టు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకలు, గస్తీ నౌకలు, ఆర్టిలరీ గన్ సిస్టమ్స్, ట్యాంక్స్, రాడార్లు, మిలిటరీ వాహనాలతో పాటు ఆయుధాల వ్యవస్థను సరఫరా చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. విదేశీ కంపెనీలకు తమ సహకారాన్ని అందించేందుకు ఇండియన్ ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమ సిద్ధంగా ఉన్నాయని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# హార్బర్ పోలీస్ స్టేషన్ కు కళా హాస్పిటల్ వారి సౌజన్యంతో భారీ కేడ్స్ వితరణ




విశాఖసిటీ : విశాఖ మహానగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా స్థానిక కళా హాస్పిటల్ యాజమాన్యం సామాజిక బాధ్యతతో 11 ట్రాఫిక్ భారీ కేడ్లను పోలీస్ స్టేషన్ వారికి వితరణ చేశారు. గురువారం కళా హాస్పిటల్ ప్రాంగణంలో హార్బర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్ కు ఈ ట్రాఫిక్ భారీ కేడ్లను ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, కళా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com